క్లుప్తంగా

ఎంబీఏలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్.రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్ 2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ నెల 25న ప్రారంభం కానున్న వెబ్ ఆప్షన్స్‌లో కళాశాల కోడ్ 'కేయూ కేహెచ్ ఎస్ఎఫ్' ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకుని సీటు పొందాలని, మరిన్ని వివరాలకు 94406 52571, 99122 63863, 9391432797 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ఖాసీం

నేలకొండపల్లి: మత్స్య సహకార సంఘం సభ్యుల సంక్షేమమే లక్ష్యమని, వారికి కమిటీ అండగా నిలుస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం అన్నారు. మండలంలోని చెరువుమాధారం మత్స్య సొసైటీ సభ్యుడు రాయగూడెంకు చెందిన వెన్నబోయిన జనార్ధన్‌ను శనివారం పరామర్శించి రూ.20 వేల ఆర్థికసాయం అందించారు. అదే గ్రామంలో ఇటీవల మృతిచెందిన సభ్యుడు నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి పృథ్వీ, డైరెక్టర్ బలరాం, శేషయ్య, వెంకటరమణ, రోశయ్య, నాగయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంరూరల్: గుర్రాలపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ప్రభాకర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ల, తెల్దార్‌పల్లి, మద్దులపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ హాస్టళ్లలో సర్వే

నేలకొండపల్లి: స్థానిక ప్రభుత్వ వసతి గృహాలలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం సర్వే నిర్వహించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల పట్ల నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ అధ్యక్షుడు పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కామేపల్లి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా కిన్నెర రామచంద్రయ్య, కార్యదర్శిగా ఆమంచి అంజయ్యతో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండబోయిన నాగేశ్వర రావు, బాదావత్ శ్రీనివాసరావు, ఇంజం నాగభూషణం, అంబటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కూలీ
వినోద	మహా అవతార్ నర్సింహా
సాయిరాం	మేఘాలు చెప్పిన ప్రేమ కథ, పరదా
ఆదిత్య	స్టాలిన్
శ్రీనివాస	వార్-2

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	46	బచ్చలికూర	4
వంకాయ	36		20
బెండకాయ	30	పాలకూర	3
పచ్చిమిర్చి	46		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	150		20
బీర	56	తోటకూర	4
దొండ	40		20
పొట్లకాయ	46	గోంగూర	4
చిక్కుడు	66		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		25
చామగడ్డ	36	పుదీన	1
క్యారెట్	48		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	

పంచాయతీల్లో చవితి సందడి



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

స్థానిక సంస్థల ఎన్నికల వేళ పెరగనున్న మండపాలు

- విగ్రహాలు ఇప్పించేందుకు ఆశావహుల ఆసక్తి
- ఇప్పటికే బుకింగ్‌లు పూర్తి..

నేలకొండపల్లి: వినాయక ఉత్సవాలు ఏడాది మరింత సంబురంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆశావహులు అడగకుండానే విగ్రహాలు ఇప్పించేందుకు ముందుకొస్తున్నారు. ఇప్పటికే వినాయక విగ్రహాలను తయారుదారుల వద్ద భారీగా బుక్ చేస్తున్నారు. ఆయా స్థానాలలో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న నాయకులు మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. విగ్రహాల సంగతి నేను చూసుకుంటా అంటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. తయారీదారుల వద్దకు వెళ్లి బుక్ చేయిస్తున్నారు. నాయకులు విగ్రహాలు ఇప్పిస్తాననడంతో కొత్త గ్రూపులు ఏర్పడి మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో మండపాల సంఖ్య సైతం పెరగనున్నాయి.

ప్రసన్నం చేసుకునే దిశగా..

నవరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు, కమిటీ సభ్యులు రంగం సిద్ధం చేస్తున్నారు.

27 నుంచి ప్రారంభం...



నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 27 నుంచి ప్రారంభమవుతాయి. తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిత్యం పూజలు నిర్వహించుకోవాలి. వినాయకుడు ఆశీస్సులు పొందాలి. సుఖ సంతోషాలతో ప్రజలు బాగుండాలని పూజలు నిర్వహించాలి. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు పూర్తి చేసుకోవాలి.

– కొదవటిగంటి శివయ్య, అర్చకుడు, నేలకొండపల్లి

వినాయక ఉత్సవాలు అంటేనే తొమ్మిది రోజుల సందడి. ఇంకేముంది త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల త్వరలోనే జరుగుతాయని ప్రచారం జరుగుతుండటంతో ఆశావహులు సందడి చేస్తున్నారు. గతంలో వినాయక విగ్రహాలు కావాలంటేచందాలు వేసుకుని నాయకులు ఇళ్లకు పది సార్లు తిరిగి నానా తంటాలు పడి ఒప్పించేవారు. కానీ ఇప్పుడు నాయకులే నిర్వాహకుల వద్దకు వచ్చి విగ్రహాలు కావాలా అనే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో విగ్రహాల తయారీదారులకు గిరాకీ పెరగనుంది. ఈ ఏడాది విగ్రహాల సంఖ్యను తయారీదారులు పెంచారు. ప్రతీ నియోజకవర్గంలో వేలాది విగ్రహాలు తయారు చేసి సిద్ధంగా ఉంచారు. ఈ దఫా నాయకులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే దిశగా విగ్రహాలు కొనుగోళ్లకు వెనకాడని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో విగ్రహాల ధరలను సైతం స్వల్పంగా పెంచారు. గతంలో ఈ స్థాయిలో ధరలు లేవని భక్తులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ సారి గణపతి నవరాత్రి ఉత్సవాలు స్థానిక ఎన్నికల పుణ్యామా అని మరింత సందడిగా జరగనున్నాయి.

మార్కెట్‌లోకి గణనాథులు





బైపాస్ రోడ్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వద్ద సిద్ధంగా ఉన్న విగ్రహాలు

ఖమ్మంగాంధీచౌక్: గణనాథుని విగ్రహాలు విక్రయానికి సిద్ధమయ్యాయి. ఈ నెల 27న వినాయక చవితిని పురస్కరించుకొని వివిధ రూపాలు, ఆకృతులు, అలంకరణలతో కూడిన విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ఆకర్షణీయంగా తయారు చేసి విక్రయాలకు పెట్టారు. నగరంలోని వైరారోడ్, ఇల్లెందు క్రాస్ రోడ్, బైపాస్ రోడ్, హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, నాయుడుపేట, వరంగల్ క్రాస్ రోడ్, ముస్తాఫానగర్ తదితర ప్రాంతాల్లో విగ్రహ విక్రయాలను ఏర్పాటు చేసుకున్నారు. విగ్రహాల సైజు, అలంకరణల ఆధారంగా పెద్ద విగ్రహాలను రూ. 15 వేలు మొదలు రూ. 40 వేల వరకు కూడా ధరలను నిర్ణయించారు. వినాయక మండప నిర్వహకులు విగ్రహాలను బుక్ చేసే పనులను ప్రారంభించారు.

గోశాలలకు దాతల చేయూత



వితరణ అందజేస్తున్న దాతలు

ఖమ్మంగాంధీచౌక్/ ఖమ్మంఅర్బన్: శ్రావణమాసం బహుళ అమావాస్య సందర్భంగా శనివారం శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో పలు గోశాలలకు రూ. 62 వేల విలువైన దాణాను పంపిణీ చేశారు. వ్యాపార ప్రతినిధులు, నగర పెద్దలు, దాల్ మిల్ యజమానులు, గ్రెయిన్ మార్కెట్ వ్యాపారులు, సేవా సమితి సభ్యులు, గో భక్తుల సహకారంతో స్థానిక త్రీటౌన్‌లోని శ్రీ లక్ష్మీరంగనాథస్వామి ఆలయంలోని గోశాల, టేకులపల్లిలోని శ్రీ వెంకటేశ్వర గోశాలలకు దాణా వితరణ చేశారు. గొల్లగూడెంలోని శ్రీకృష్ణ గోశాలకు రాజస్థాన్ నవయువ మండలి ఆధ్వర్యంలో 30 సంచులు ధాన్యం, శ్రీ రామకృష్ణ విద్యాలయం బ్యాచ్ పూర్వ విద్యార్థులు, రాయపుడి రవి స్నేహితులు కలసి 7 క్వింటాళ్ల కూరగాయలు, డంబ్రో షోరూం యజమాని కొక్కుల వెంకటేశ్వర్లు, మాధవి దంపతులు ప్రతీ నెల అందించినట్టే రూ.5,000 విలువైన పశుగ్రాసం, దేవత అనిల్ ఒక ట్రాక్టర్ పచ్చికతో పాటు రూ.5,000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్తంభాద్రి సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, సుంకర యల్లారావు, పులిపాటి సంపత్, పెనుగొండ సాయికుమార్, వంగవీటి నవీన్, చల్లా రమేష్, శ్రీనివాసరావు, భద్రయ్య, కృష్ణారావు, ప్రభాకర్ రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ పరిస్థితే కాంగ్రెస్‌కు కూడా..'



మాట్లాడుతున్న విక్రమ్

ఖమ్మంమయూరిసెంటర్: విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కూ పడుతుందని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు వై.విక్రమ్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యాన శనివారం చేపట్టిన ఫీజుల దీక్షను ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టగా.. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరిస్తోందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎంను కలిసినా ఫలితం లేక దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీక్షకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జార్జిరెడ్డి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, మస్తాన్, నాయకులు ఎం.ఏ.జబ్బార్, నాగుల్ మీరా మద్దతు తెలపగా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, నాయకులు రాజు, ఉమేష్, వరుణ్, హరీష్, సింధు, త్రినాథ్, లోకేష్, సుకాంత్, సాత్విక, సింధు, శ్రీలత, పూజిత, సింధు, స్వాతి పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి సారించాలి

నగరం విస్తరిస్తున్న నేపథ్యాన ప్రజలకు సదుపాయాల కల్పన, సమస్యల పరిష్కారంపై కేఎంసీ మేయర్, అధికారులు దృష్టి సారించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో శనివారం జరిగిన పార్టీ అర్బన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పనులు పూర్తిచేయడమే కాక ప్యాచ్ వర్క్ చేపట్టాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. నాయకులు మీరా సాహెబ్, బి.ఉపేంద్ర, నాగేశ్వరరావు, ఉపేంద్ర, జనార్దన్, వెంకన్న పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి దొంగిలించిన ఆరుగురి అరెస్ట్

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండలంలోని పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి రాగి దొంగిలిస్తున్న ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ వెల్లడించిన వివరాలు... ఖమ్మం గోపాలపురానికి చెందిన బి.నరేష్, రవి, సాంబ, టి.కృష్ణ, రమేష్, పాషా ముఠాగా ఏర్పడి ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి చోరీ చేసి విక్రయిస్తున్నారు. రఘునాథపాలెం, అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు కాగా విచారణ చేపట్టిన పోలీసులు వీరిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 100 కేజీల రాగి, రూ.20 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో ఎస్సైలు నరేష్, తేజేశ్వర్ రెడ్డి, సిబ్బంది రాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియా వినియోగంపై అవగాహన



వరిలో నానో యూరియాను పిచికారీ చేయిస్తున్న ఏఓ

కూసుమంచి: నానో యూరియా వినియోగంపై శనివారం మండలంలోని నాయకన్‌గూడెం, కేశ్వాపురం గ్రామాల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ వాణి మాట్లాడుతూ... సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగం ఎంతో లాభదాయకమన్నారు. నానో యూరియా వాడకంతో 85 శాతం వరకు నత్రజని సామర్థ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సౌమ్య, ప్రియాంక రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 'నో బ్యాగ్ డే'



కూసుమంచి: వేషధారణలో విద్యార్థులు



తిరుమలాయపాలెంలో..



కామేపల్లిలో..

కూసుమంచి: మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయటం, బొమ్మలు గీయటం, వివిధ వేషధారణలతో విద్యార్థులు అలరించారు. ఎంఈఓ బీవీ రామాచారి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

తిరుమలాయపాలెం: మండలంలోని ఆయా పాఠశాలల్లో నో బ్యాగ్ డే కార్యక్రమాలతో విద్యార్థుల సందడి నెలకొంది. విద్యార్థులకు కల్చరల్, లిటరరీ, మోడల్ మేకింగ్, క్లే మోడలింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, స్పెల్ బి, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాసరావు పరిశీలించారు.

కామేపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన,మట్టి బొమ్మల తయారీ, వేషాధారణ పోటీలు నిర్వహించారు. ఎంఈఓ వెంకట్, హెచ్ఎం మీటూనాయక్, జ్యోతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

'బెస్ట్ ప్రిన్సిపాల్'గా అవార్డు



అవార్డు అందుకుంటున్న నాగప్రవీణ

ఖమ్మం సహకారనగర్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన కార్యక్రమంలో ఎడ్యుఫెస్ట్ ఎక్స్‌పో 2025లో మమత రోడ్‌లోని శ్రీచైతన్య సీబీఎస్‌సీ ప్రిన్సిపాల్ నాగప్రవీణ 'బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు' అందుకున్నట్లు డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో నాగప్రవీణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీఎల్‌యన్ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేయాలి



పనులు పరిశీలిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 54వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న డ్రైయినేజీ పనులను కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం పరిశీలించారు. పనుల నాణ్యత, కొలతలను పరిశీలించిన కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేయాలన్నారు.

పారిశుద్ధ్య పనులపై ఏఎంసీ సమావేశం..

నగరంలో పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుగా నిర్వహించాలని అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్ అధికారులకు సూచించారు. శానిటేషన్ అధికారులతో సమావేశమైన ఏఎంసీ డివిజన్ల వారీగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులపై సమీక్షించారు. ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా వంద శాతం జరగాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. డ్రైయినేజీల్లో మురుగును శుభ్రం చేయించాలన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



తిరుమలాయపాలెం: మాట్లాడుతున్న ఏసీపీ తిరుపతిరెడ్డి

తిరుమలాయపాలెం: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరిగే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు కృషి చేయాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం తిరుమలాయపాలెం పోలీస్‌స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాలు ఏర్పాటుపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలన్నారు. విద్యుత్‌శాఖ అనుమతి పొందాలని, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా మైక్‌లు వినియోగించాలని, సమయ పాలన పాటించాలని తెలిపారు. ఊరేగింపులకు ఎలాంటి డీజేలు ఉపయోగించొద్దని, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు వినియోగిస్తున్నప్పుడు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, ఎస్సై కూచిపూడి జగదీష్, ఏఎస్సై రంగారెడ్డి, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కామేపల్లి: వినాయక చవితి, మిలాద్–ఉన్–నబీ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్సై సాయికుమార్ సూచించారు. కామేపల్లి పోలీసుస్టేషన్‌లో శనివారం ఉత్సవాల నిర్వాహకులతో సమావేశమైన వారు మాట్లాడారు. ఏ ఉత్సవానికైనా అనుమతి తీసుకోవాలని తెలిపారు. డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వమన్నారు.



కామేపల్లి: మాట్లాడుతున్న సీఐ తిరుపతిరెడ్డి

పంచాయతీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం



పనులు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ రాంబాబు

రఘునాథపాలెం: ప్రజారోగ్యాన్ని కాపాడుకోడానికి పంచాయతీల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని డీఎల్‌పీఓ రాంబాబు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పలుగ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను శనివారం పర్యవేక్షంఇంచారు. ఈ మేరకు బూడిదెంపాడు పంచాయతీ పరిధిలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించగా ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డితోకలిసి పరిశీలించి ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో నీటి నిల్వలు, మురికి వలన దోమలు, వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముందని, అందుకే ప్రతీ పంచాయతీ స్థాయిలో శానిటేషన్ డ్రైవ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా శుభ్రపరుచుకోవాలని, మురుగునీటి కాల్వల్లో కలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీలు తరచూ శానిటేషన్ డ్రైవ్స్ నిర్వహిస్తే గ్రామాలు వ్యాధుల నుండి దూరంగా ఉంటాయని, ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బూడిదెంపాడు, హార్యతండా, రాములుతండా కార్యదర్శులు నరేష్, రాము, లింగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జానపద కళను బతికించాలి



కేక్ కట్ చేస్తున్న సంఘం నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్ (ఖమ్మం మామిళ్లగూడెం): ప్రపంచ జానపద దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం, కాంగ్రెస్ సాంస్కృతిక సేన ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మం సంజీవరెడ్డి భవనంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పోలూరి రాము అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెస్ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు వంగపండు పుల్లారావు, సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి మాట్లాడుతూ.. ఆగస్టు 22న ప్రపంచ జానపద దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించి, అన్ని జిల్లాలలో జానపద జాతర నిర్వహించాలని కోరారు. జానపద కళాకారులకు ప్రభుత్వం తక్షణమే జానపద అకాడమీ ఏర్పాటు చేసి అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలన్నారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, కళాకారులు నాగేశ్వరరావు, కొచ్చర్ల గురవయ్య, పుల్లయ్య, అద్దంకి నరసింహారావు, బొడ్డు నాగేశ్వరరావు, పెద్దపాక విజయ్, దప్పు శ్రీకాంత్, డోలక్ నరేష్, ఉపేందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ఖమ్మంమయూరిసెంటర్: ఈనెల 31న ఖమ్మంలోని మంచికంటి భవన్‌లో నిర్వహించనున్న డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఐలూ రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాస రావు, బీవీకే మేనేజర్ వై.శ్రీనివాసరావు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాసభల పోస్టర్లు కరపత్రాలను స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాల అవకాశాలను కల్పించకపోవడం ఫలితంగా యువత అంత ఫెడ ధోరణులు పడుతుందని, చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారన్నారు. ఈ మహాసభలలో ప్రభుత్వాలు అవలంభిస్తున వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ పోరాటాలకు సిద్ధం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలూ నాయకులు మందడపు శ్రీనివాసరావు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, గోపాల్‌రావు, పడిగల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వీరబాబు, కూరపాటి శ్రీను, గడ్డం విజయ్ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

నేలకొండపల్లి: ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మూర్తి వీరభద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, ప్రధాన కార్యదర్శులు మల్లేబోయిన గోవిందరావు, రామకృష్ణ, శివయ్య, మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, షర్ఫుద్దీన్, దివాకర్, రాధాకృష్ణ, కొండా హర్ష, గోపి, భూలక్ష్మి, గెల్లా సాయి, ప్రవీన్; కాళంగి వెంకటేశ్వర్లు, వీరబాబు, వెంకటేష్ శేషగిరి పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకులు అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు గుత్తా వంశీ, నాయకులు మందడపు ప్రభాకర్ రెడ్డి, మండల ఇన్‌చార్జీ కొటేరు మోహన్‌రెడ్డి, గంట్యాల విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి భూక్య బాలాజీ, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కేతినేని రవి, నాగేశ్వరరావు, గొర్రె రామచంద్రయ్య, మండల ఉపాధ్యక్షుడు భూక్య హరీష్, భాషా సాయి, కొండే సైదులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లి: ధర్నా చేస్తున్న నాయకులు



రఘునాథపాలెం: వినతి అందజేస్తున్న నాయకులు